## కవిత నిరాహార దీక్ష

# పోస్టర్ ఆవిష్కరణ

**బిసీ బిల్లు సాధన కోసం 72గంటల దీక్ష**



**హైదరాబాద్, జూలై 30(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు సాధన కోసం ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగస్ట్ 4, 5, 6 తేదీలలో 72 గంటల నిరాహార దీక్ష చేయబోతున్నారు. తెలంగాణ జాగృతి, యుపిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టే 72 గంటల నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టరును జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. తెలంగాణ బిసి మేధావులు, యువకులు ఈ దీక్షలో పాల్గొని బీసీ బిల్లు అమలుకై కృషి చేయాలని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క బీసీ బిడ్డ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వరికుప్పల గంగాధర్, రాంకోటి, సంతోష్ హింగ్లోకర్, శివరాత్రి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ పటిష్టానికి అందరూ కలిసి పని చేయాలి


**బొల్లారం బీజేపీ పార్టీలో యువకుల చేరిక**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**జిన్నారం జూలై 30 (నినాదం):** బొల్లారం మున్సిపల్ పరిధిలో పలు కాలనీల యువత బిజెపి పార్టీలో చేరారు. బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి యువతకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన యువత బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు తమకు నచ్చినందుకు పార్టీలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా యువకులు చెప్పారు. ఈ సందర్భంగా బొల్లారం బిజెపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.... పార్టీని బలోపేతం చేయడానికి యువత కృషి ఎంతో అవసరం ఉందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి,జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, మోహిత్ రాజ్ పుత్, సురేష్, పలువురు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన 'అన్నం సేవ'



**ఖమ్మం, జులై 30(నినాదం):** మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవా సంస్థ సభ్యులు వైద్య సేవలు అందించి కుటుంబ సభ్యులకు బుధవారం అప్పగించారు. వివరాలు కి వెళ్తే విజయవాడకు చెందిన కుక్కమూడి రవికుమార్ ఏప్రిల్ నెల 17వ తారీకు నాడు విజయవాడ నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో బంధువులను చూచుటకు వచ్చి మతిస్థిమితం కోల్పోయి ఏటో వెళ్లిపోయినాడు బంధువులు ఎంత వెతికినా ఖమ్మంలో తన ఆచూకీ దొరకగా కుమారుడైన బాబురావు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో తండ్రి కుక్క ముడి రవికుమార్ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల నుండి మిస్సింగ్ అయినట్లు కంప్లైంట్ 17న ఇచ్చి ఉన్నాడు. ఖమ్మం టూ టౌన్ పోలీసులు మరియు కుటుంబ సభ్యులు ఎంత వెతికిన రవికుమార్ ఆచూకీ దొరకలేదు. బుధవారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తుతెలియని 50 సంవత్సరాల మగ వ్యక్తి మాసిన బట్టలతో నడవలేని స్థితిలో చెత్తకుప్పల్లో తిరుగుచుండగా గమనించిన పొన్నెకల్లు క్రాస్ రోడ్డుకు చెందిన మాలోతు మున్నా నాయక్ కుటుంబ సభ్యులు చేరదీసి ఆకలి తీర్చి తదుపరి ఖమ్మం నగరంలో ఉన్నటువంటి అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకి సమాచారం స్పందించిన అన్నం శ్రీనివాసరావు సదరు వ్యక్తి ఫోటోలు పంపించమనగా మాల తోమన్నా నాయక్ కుటుంబ సభ్యులు మతి చెంచలేని వ్యక్తి ఫోటోలు పంపగా ఇట్టి ఫోటోలను విజయవాడకు చెందిన ఏప్రిల్ నెలలో మా కుటుంబ సభ్యుడి తప్పిపోయినడని అన్నం ఫౌండేషన్ కి వచ్చి తన ఫోటోను వివరాలు చెప్పి సెల్ ఫోన్ నెంబర్ ఇచ్చి ఇవ్వగా విజయవాడ వారికి ఫోటోలు పంపగా మా వాడే అని గుర్తుపట్టినారు. ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ లో పున్యకల్ క్రాస్ రోడ్డుకు వెళ్లి సదరు గుర్తు తెలియని మతి స్థిమితంలేని వ్యక్తిని చేరదీసి ఖమ్మం అన్నం ఫౌండేషన్కి తరలించి తరలించి సపరేరు చేసి కొత్త వస్త్రాలు ధరింపజేసి ఆకలి తీర్చి తన కుటుంబ సభ్యులైన విజయవాడ వారికి సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు విజయవాడ నుండి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్కు రాగా టూటౌన్ సీఐ బి బాలకృష్ణ సమక్షంలో రవికుమార్ను కుమారుడు బాబురావుకి మరియు బంధువులకి అప్పగించడం జరిగినది ఈ సందర్భంగా టూటౌన్ సిఐ, కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడినారు.

## ఆగస్టు 1న బీసీ ఐక్య కులాల సమావేశాన్ని జయప్రదం చేయండి



**నేరేడుచర్ల జూలై 30(నినాదం):** ఆగస్టు ఒకటవ తేదీ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని బీసీ కులాల ముఖ్య నాయకుల సమావేశాన్ని నేరేడుచర్లలోని జాన్ పహాడ్ రోడ్డులో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో ఏర్పాటు చేయనున్నట్లు బీసీ నేత ధనుంజయ నాయుడు తెలియజేశారు.బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని బీసీ కార్యాలయం శ్రీకాంతాచారి భవన్లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో...స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే అవసరం పై ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నామని, ఇప్పుడు గాని బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించలేకపోతే బీసీలు మరో 10 సంవత్సరాలు పాటు వెనుకబాటు తనానికి గురువుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే పట్టణ అభివృద్ధి కొరకు బీసీలు చేయాల్సిన పోరాట గురించి కూడా చర్చించనున్నామని ఆయన తెలిపారు.

# అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన







**ఉపాధ్యాయుల చేయూతతో గ్రంథాలయం ప్రారంభం...**

**నేను సైతం విద్యాభివృద్ధి చేయూత కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపు...**

**దమ్మపేట, జూలై 30(నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో మామిళ్ళవారిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల ఆర్థిక చేయూతతో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ క్రమంలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గ్రామస్తులు, విద్యావంతులు, ఉద్యోగుల ద్వారా విద్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన నేను సైతం విద్యాభివృద్ధికి చేయూత కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై వారి సొంత గ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేసే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం కొండతోగు మారుమూల గిరిజన గ్రామాన్ని సందర్శించి నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు డిడి మణమ్మ,ఎంపీడీవో అప్పారావు, ఎంఈఓ ప్రసాద్ రావు, ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ క్రమంలోనే మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల ద్వారా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆకాంక్ష మేళ వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం స్వయం సహాయక సంఘం మహిళలచే తయారు చేయబడిన ఉత్పత్తుల ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ దిశలో పేరాయిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నార్లపాటి సూరిబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్ర రావు, సూరనేని ఫణి, వేల్పుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు

# ఆరోగ్యాన్ని అందించాలి

**• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం, ప్రశాంత జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల చెరువులలో జరుగుతున్న సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మిగతా చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరికరణ, అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు, గంగారాం పెద్ద చెరువులకు సంబంధించి న్యాయ చిక్కులు ఏర్పడటం వలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినదన్నారు. అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ చెరువుల సుందరికరణ పనులలో బాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని చెరువులను సమగ్ర అభివృద్ధితో సుందరికరణ చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకురావాలని, చెరువుల సుందరికరణ అభివృద్ధి పనులపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినదన్నారు. చెరువులలో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులు వేగం పెంచాలని, పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. త్వరితగతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డిఈ నళిని, ఏఈ లక్ష్మీ నారాయణ, ఏఈ శ్రీనివాస్, ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

**చనిపోయిన కార్మికుడి కుటుంబానికి**

**50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**




**చేవెళ్ల జులై 30(నినాదం):** పివిఆర్ డెవలపర్స్ యజమానియా పై కార్మిక శాఖ అధికారుల చర్యలు తీసుకోవాలని, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో పివిఆర్ డెవలపర్స్ నిర్మిస్తున్న ఐదంతస్తుల అపార్ట్మెంట్స్ వద్ద మంగళవారం ప్రమాదవశత్తు ఒక కార్మికుడు కింద పడి చనిపోయాడు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆ ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ పివిఆర్ డెవలపర్స్ వారు నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్స్ వద్ద సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న నేనావాత్ సంతోష్ నిన్న ఉదయం 5 అంతస్థుల పైనుంచి కింద పడి చనిపోయాడు. కార్మికుడు కింద పడి చనిపోవడానికి ప్రధాన కారణం పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యం ఎలాంటి సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయకపోవడం కాబట్టి కార్మిక శాఖ అధికారులు వెంటనే పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కార్మిక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుని కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి. కార్మికులకు సేఫ్టీ పరికరాలు అయినా హెల్మెట్, సేఫ్టీ బెల్ట్, షూస్ అలాంటివి ఏవి కూడా అక్కడ కార్మికులకు లేవని సిఐటియు నాయకులతో కార్మికులు గోడు వెళ్ళబోసుకున్నారు. అక్కడ మొత్తం ఎక్కువ శాతం వలస కార్మికులు పనిచేస్తున్నారని 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం వలస కార్మికులకు రక్షణ కల్పించాలని, రక్షణ కల్పించే విధంగా భవిష్యత్తులో అక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పివిఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ పై కార్మిక శాఖ, ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అంజయ్య, శ్రీనివాస్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలు

**• బీసీలకు అన్యాయం చేసిన పార్టీ బిఆర్ఎస్**

**• రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి ,జూలై 30 (నినాదం):** గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కలిసి పనిచేశాయని, అందుకే టిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని, బిజెపి, బిఆర్ఎస్ తోడు దొంగలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి విమర్శించారు. ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో రామడుగు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 30 లక్షల నిధులతో గోదాం నిర్మాణానికి నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, తెలంగాణ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడు దొంగలని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత.. నేడు బీసీ నిదానం ఎత్తుకుంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిందని, బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు ఇచ్చి పార్లమెంట్లో ఎంపీలు మాట మార్చారని విమర్శించారు. వైఎస్ బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇస్తే,గత ప్రభుత్వం బీసీలకు 27 శాతనికి తగ్గించరని అన్నారు. కాంగ్రెస్ ఆలోచన విధానాన్ని గమనించాలని అన్నారు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్కార్డు ఇవ్వలేదని, 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్కార్డులతోపాటు అనేక పథకాలు అమలుచేస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ రాజేందర్, సొసైటీ డైరెక్టర్లు శంకర్, మైపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాల్ రాజ్, అమృత పూర్ గంగాధర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పీవో





**• ట్రిపుల్ ఐటీకి సాధించిన విద్యార్థినికి సత్కారం**

**దమ్మపేట, జూలై 30(నినాదం):** మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం ఐటీడీఏ పీవో బి రాహుల్ సందర్శించారు. ఈ క్రమంలో వంటగది, డార్మిటరీ, విద్యార్థుల తరగతి గదుల, పరిసర ప్రాంతాలను పాఠశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం పాల్గొని భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి స్వయంగా మామిడి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు."పచ్చదనం ఉన్న ప్రపంచమే భవిష్యత్ తరాల జీవనాధారి" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించి, ప్రతి విద్యార్థి మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడుతూ వారి యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, నైతిక విలువల ఉత్సాహం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ దిశలో పాఠశాల సిబ్బందిని అభినందించారు..

**ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థినికి ఘనంగా సత్కారం.......**

ఈ క్రమంలో ఆశ్రమం పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వంద శాతం ఉత్తీర్ణ సాధించిన ఇర్ప కావ్యాను దుర్గం గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ పీవో బుధవారం ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక అవడం సంతోషకరమన్నారు. తోటి విద్యార్థులు కూడా బాగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించి ఇతర రాష్ట్రాల్లో సీట్లు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని కోరారు. విద్యార్థిని కావ్య కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రెండు సంవత్సరాల్లో లాప్టాప్ అందిస్తానని విద్యార్థినికి తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఏటీడీఓ చంద్రమోహన్, ఏసీఎంఓ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ, శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు లేని నియోజకవర్గంగా

# తీర్చిదిద్దుతాం

**జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, లక్ష్మి గణపతి దేవాలయం ప్రాంగణం, విద్యావాణి పాఠశాల నందు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తూ, కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడంతోపాటు మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, ధర్మారావు, సురేష్ గౌడ్, రాములు, కృష్ణ, ప్రసాద్, వెంకటేష్, అనంత్ రామ్, శ్రీనివాస్, రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాడోపేడో తేల్చుకునేందుకు వికలాంగులు సిద్ధం

**వికలాంగులకు ఆరువేల పించన్ పెంచాలే**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (కాటారం), జూలై 30(నినాదం):** వికలాంగుల హక్కులు, డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు వికలాంగులు సిద్ధంగా ఉన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ దుమ్ము వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పక్షాన మందకృష్ణ మాదిగ సైన్యం ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తే సహించేది లేదని అన్నారు. ఈనెల ఆగస్టు 13న హైదరాబాద్ రాష్ట్రాన్ని వికలాంగులతో అష్టదిగ్బంధం చేసి పించన్ పెంచే వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం



వికలాంగుల పింఛన్ ఆరు వేలకు పెంచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతకు ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా గౌని అశోక్, ఉపాధ్యక్షులు మాచర్ల నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు దేవక్క, కార్యదర్శి దక్షణాది మధుకర్, కోశాధికారిగా గుగ్గులోతు సామ్యూల్, ప్రచార కార్యదర్శి సుంకరి త్రినేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి, మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, యూత్ అధ్యక్షులు మంథని రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపు**

చేవెళ్ల జులై 30( నినాదం):- కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణగా ఉంటుందని, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు.బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి పి సుధీర్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ శంకరపల్లి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె రామస్వామి హాజరై మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత



కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభలు ఆగస్టు రెండవ తేదీన మొయినాబాద్ మండలంలోని అంజనాదేవి గార్డెన్లో జరుగుచున్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు గారు హాజరవుతున్నారని అదేవిధంగా జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ ఉంటుందని ఈ మహాసభలలో పార్టీ గ్రామ శాఖల విస్తరణ కోసం పార్టీ బలోపేతం కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడం కోసం భవిష్యత్తు కార్యాచరణ అదేవిధంగా ఈ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకుంటారని ఒక ప్రకటనలో తెలిపారు ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని నియోజకవర్గంలోని చేవెళ్ల మండల కేంద్రంలో 75వ సర్వే నెంబర్లు గుడిసె వేసుకున్న గుడిసెలు వాసులకు పట్టాలు వచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాల్ రెడ్డి అహ్మద్ రవీందర్ మల్లయ్య సువర్ణ మల్లమ్మ యాదమ్మ నరసింహులు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎండిఆర్ ఫౌండేషన్‌కు మరో అరుదైన అవార్డు

**జిన్నారం జూలై 30 (నినాదం):** హైదరాబాద్ బాచుపల్లి ఎస్ వి ఎ గ్రాండ్ హొటల్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025 కార్యక్రమంలో ఎం డి ఆర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చేశారు గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరపున అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం మరియు కో-ఫౌండర్



మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక, నిత్యావసర సరుకులు మరియు మానసిక మద్దతు వంటి సేవలు ఉన్నాయి. ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనం. ఇది మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాపయోగ సేవలతో ముందుకు సాగుతాం.

## కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, కనీస వేతనం అమలు చేయించాలి

**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నరసింహారావు బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. పరిశ్రమలలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కలిపించాలని, కనీస వేతనాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. శరగడము నర్సింగ్ రావు విన్నపాన్ని మన్నించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందిస్తూ లేబర్ కమిషనర్ తో సంప్రదించి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని, కాంటాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు వర్తించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు శరగడం నర్సింగరావు ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కక్షపూరితంగా లారీని పట్టుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**హుజూర్ నగర్,జూలై 30 ( నినాదం ):** నా లారీని కావాలని కొంతమంది అధికారులు కక్ష పూరితంగా అడ్డుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నా రని నేరేడుచర్ల కు చెందిన ఇంజమూరి బ్రహ్మం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 17 వ తేదీన నిబంధనల ప్రకారం ఆన్లైన్ లో మామిడి చెట్లకు ఒక్కొక్క చెట్టుకు 500 చెల్లించి కొట్టుకోవడం జరిగిందన్నారు. అదే సమయంలో కావాలని అటవీశాఖ అధికారులు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చెట్టును కొడుతున్నారని సాకుతో లారీని జిల్లా అటవీ శాఖ కార్యాలయానికి తరలించారని తెలిపారు. కేవలం నాలుగు నిమిషాల తేడా ఉందని లారీని పట్టుకున్నారని ఆరోపించారు.

## మలబార్లో ఆగస్టు 8 వరకు వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక ఆఫర్లు



నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం) : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు ప్రత్యేకించి ఆగస్టు 8 వరకు ప్రత్యేక మైన ఆఫర్లను అందించడం జరుగు తుందని మలబార్ స్టోర్ హెడ్ అజయ్, స్టోర్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ, బాధ్యతగల ఆభరణాల బ్రాండ్ల లో ప్రఖ్యాతిగాంచిన గోల్డ్ డైమండ్స్ మలబార్ వినియోగదారులకు ప్రత్యేకంగా ఈ ఆఫర్లను అందిస్తుందని, వినియోగదారులు ఎంతో భక్తి శ్రద్దలతో , శాశ్వత సౌందర్యంతో వరలక్ష్మీ వ్రతం వేడుకకు వినియోగదారులను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు. పవిత్రమైన ఈ పండుగను స్మరించుకొనుటకు, వేడుకలకు మెరుపులు అద్దడానికి, ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి మలబార్ 100% జెన్యూన్ ఆఫర్లను అందిస్తోంది అని, ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు , రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30% ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చును అని, అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తూ ఆగస్టు 8 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా నియమ నిబంధనలు , షరతులు వర్తిస్తాయి అని, వరలక్ష్మీ వ్రతం లో ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం అని, ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం , కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుంది అని వివరించారు.


## మలబార్లో ఆగస్టు 8వరకు వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక ఆఫర్లు





నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం) : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు ప్రత్యేకించి ఆగస్టు 8 వరకు ప్రత్యేకమైన ఆఫర్లను అందించడం జరుగుతుందని మలబార్ స్టోర్ హెడ్ అజయ్, స్టోర్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ, బాధ్యతగల ఆభరణాల బ్రాండ్ల లో ప్రఖ్యాతిగాంచిన గోల్డ్ డైమండ్స్ మలబార్ వినియోగదారులకు ప్రత్యేకంగా ఈ ఆఫర్లను అందిస్తుందని, వినియోగదారులు ఎంతో భక్తి శ్రద్దలతో , శాశ్వత సౌందర్యంతో వరలక్ష్మీ వ్రతం వేడుకకు వినియోగదారులను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు. పవిత్రమైన ఈ పండుగను స్మరించుకొనుటకు, వేడుకలకు మెరుపులు అద్దడానికి, ప్రతి పండుగకు ప్రాముఖ్యతను జోడించడానికి మలబార్ 100% జెన్యూన్ ఆఫర్లను అందిస్తోంది అని, ఈ పండుగలో భాగంగా అన్ని బంగారం, అన్కట్ వజ్రాలు , రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30% ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చును అని, అదనంగా, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తూ ఆగస్టు 8 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా నియమ నిబంధనలు , షరతులు వర్తిస్తాయి అని, వరలక్ష్మీ వ్రతం లో ఆయా విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం అని, ప్రతి ఆభరణం సంప్రదాయం, నమ్మకం , కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుంది అని వివరించారు.


## ఇందిరమ్మ ఇల్లు సకాలంలో పూర్తి చేయాలి

**మల్హర్ జూలై 30 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం తాడిచెర్ల లో ప్రత్యేక అధికారి వై విజయకుమార్, మల్హార్ రావు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు మరియు టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్లు పైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ ) ఈ జీ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రేషన్ కార్డుల పంపిణీతో

## పేద ప్రజల జీవితాల్లో వెలుగులు

**-అర్హులైన వారు మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలి**

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళీ క్రిష్ణ**

**జిన్నారం జూలై 30 (నినాదం):** గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం హర్షణీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి క్రిష్ణ (చిన్న ముదిరాజ్ అన్నారు.మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...రేషన్ కార్డుల జారీ నిరంతరంగా జరిగే పక్రియ అని, అర్హులై ఉండి కార్డు రాని వారు ఆందోళన చెందవద్దని సమీపంలోని మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పదేళ్ల తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డులలో



కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం వారి భవిష్యత్తుకు భరోసా నివ్వడం ఎంతో అభినందనీయమన్నారు.అందుకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు తీసుకుపోయి ప్రజలకు వివరించి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలతో పాటు సర్పంచ్లను మెజార్టీ స్థానాలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

## ఇల్లు మంజూరు చేయాలని దివ్యాంగుని ఆవేదన

**హుజూర్ నగర్, జూలై 30 ( నినాదం ):** గరిడేపల్లి మండల కేంద్రంలోని గుండాల మిట్ట గ్రామంలో గత 15 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని తనకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దివ్యాంగుడు కొమరాజు నరసింహా రావు ప్రభుత్వ అధికారులను



వేడుకున్నాడు. ప్రజా పాలనలో దివ్యాంగుని భార్య కొమరాజు రమణ పేరున ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకోగా ఇల్లు మంజూరు కాలేదనీ. తనకి ఉన్నటువంటి 81 గజాల ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని గత 15 సంవత్సరాలుగా తనకు వస్తున్నటువంటి పెన్షన్ ద్వారా ఇంటి అద్దె కట్టుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు కిందపడి ఎక్కడికి నడవలేని స్థితిలో ఉన్నానని కుటుంబ పోషణ చాలా భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి తనని ఆదుకోవాలని వేడుకున్నాడు.

## విద్యార్థి సమగ్రాభివృద్ధిలో భాషోపాధ్యాయుల పాత్ర కీలకం

**మహాముత్తారం, జూలై 30(నినాదం):** విద్యార్థి సమగ్రాభివృద్దిలో బాషోపాధ్యాయుల పాత్ర కీలకమని కాంప్లెక్స్ హెచ్ఎం రాంసింగ్ జాటోత్ అన్నారు. బుధవారం మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మహాదేవపూర్, పలిమెల, కాటారం, మలహర్ రావు, మహాముత్తారం మండలాల తెలుగు భాష ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజం, పరుగులు పెడుతున్న క్రమంలో సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాలానుగుణ పరిస్థితులకు అనుగుణంగా కొనసాగిస్తూ, విద్యార్థి సమగ్ర అభివృద్ధిలో బాషోపాధ్యాయుల బోధన చాలా కీలకమని అన్నారు. ఐదు మండలాలకు సంబంధించి భాషోపాధ్యాయుల బోధన మెలకువలకు సంబంధించి, భాషా సామర్థ్యాల సాధింపునకు విషయ అవగాహనపై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భాషోపాధ్యాయులతో పాటు డిఆర్పి రాజు నాయక్, ఆర్పీలు నల్లగొండ సురేష్, దారం రాజబాపు, పాఠశాల ఉపాధ్యాయులు హట్కర్ దేవ్ సింగ్, జయ మధుకర్ రావు భూక్య మంజుల, జ్యోతి, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

### సమస్యలులేని నియోజకవర్గంగా

## తీర్చిదిద్దుతాం : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దు తామని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, లక్ష్మి గణపతి దేవాలయం ప్రాంగణం, విద్యావాణి పాఠశాల నందు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తూ, కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజక వర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడంతోపాటు మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోసిన్, ధర్మారావు, సురేష్ గౌడ్, రాములు, కృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## పార్క్ స్థలం కబ్జాదారుల కన్ను!



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని జూబ్లీ ఎన్క్లేవ్ కాలనీ లో గల పార్క్ లు, రోడ్లపై కొందరు కబ్జాదారుల కన్ను పడింది. బుధవారం వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని జూబ్లీ ఎన్క్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి కాలనీ వాసులు పార్క్ లను, రోడ్లు కొంత మంది ఆక్రమణ చేసి కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జూబ్లీ ఎన్క్లేవ్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. కాలనీ హందా, హుడా అప్రూవ్డ్ లే ఔట్ అని కాలనీలో గల మూడు పార్క్ లను, రోడ్లను కొందరు వ్యక్తులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని, పార్కులను సంరక్షించాలని హైడ్రా అధికారులకు, జిహెచ్ఎంసి అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని తెలిపారు. కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని పార్క్ లను సంరక్షించాలని కోరారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ జూబ్లీ ఎన్క్లేవ్ కాలనీలో గల పార్క్ లు, రోడ్ల కబ్జా చేస్తున్నవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. కబ్జాదారుల నుండి పార్క్ లను సంరక్షిస్తామని, రోడ్లను అక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మళ్లీ మా కాలానికి పొంచి ఉన్న ముప్పు...!


**కోదాడ,జూలై 30 (నినాదం):** వర్షాకాలం వస్తుందంటే ఆ కాలనీ ప్రజలు భయాందోళ నకు గురవుతున్నారు. విస్తా రంగా వర్షాలు కురిస్తే మాత్రం కాలనీలోకి వరద



నీరు చేరుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కోదాడ పట్టణంలోని షిరిడి సాయి కాలనీవాసులు... మంగళవారం కాలనీ కమిటీ అధ్యక్షులు మట్టపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు హరినాథ్, ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గత ఏడాది ఆగస్టు నెలలో వచ్చిన వరదలకు పట్టణంలోని ఖమ్మం రోడ్డు లో గల షిరిడి సాయి కాలనీ పూర్తిగా మునిగిపోయిందని వారు గుర్తు చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మళ్ళీ అటువంటి ప్రమాదమే సంభవించే అవకాశం ఉందంటున్నారు.కోదాడ పెద్ద చెరువులోని గుర్రపు డెక్క తమ్మర వాగు బ్రిడ్జి దగ్గర ఆగడంతో జెసిబి సహాయంతో గుర్రపు డెక్కన్ అక్కడ నుంచి అధికారులు తొలగించారని, తొలగించిన గుర్రపు డెక్కన్ షిరిడి సాయి కాలనీలో వాగులో పడి వేయడంతో నీళ్లు జామ్ అయి, గత మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి కాలనీలోకి వర్షపు నీరు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారని వారు పేర్కొన్నారు. కాలనీలో 150 ఇండ్లు ఉన్నాయని, కాలనీ పరిస్థితిని పలుమార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. తక్షణమే సమస్యల పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## నిషేధిత గంజాయితో పట్టుబడ్డ యువకుడు

**భూపాలపల్లి జూలై 30, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి బస్టాండ్ సమీపంలోని కూరగాయల మార్కెట్ వద్ద నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన అనపర్తి రాజేష్ అనే యువకుడు బుధవారం అనుమానా స్పదంగా సంచరిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద కిలో 300గ్రాముల నిషేధిత గంజాయి లభ్యమైందని ఆయన తెలిపారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం సదరు యువకు



డిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవా ణాను అడ్డుకోవడంలో భాగంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని, ఈ తరహా నేరాలపై పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు సాంబమూర్తి, రమేష్ లు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలకు భారీగా విరాళాలు ఇవ్వండి

**జవహర్ నగర్ జులై 30 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని గాజుల రామారంలో (కుత్బుల్లాపూర్) ఆగస్టులో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం జవహర్ నగర్ లో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి హాజరై మాట్లాడుతూ కీర్తిశేషులు కామ్రేడ్ బాల మల్లేష్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలతో పాటు హైదరాబాదులో అనేక బస్తీల నిర్మాణాలు జరిగాయని ఎంతోమంది పేదవారికి కూడు నీడ కల్పించిన పార్టీ ప్రజల పార్టీ మన సిపిఐ పార్టీ అన్నారు. భారతదేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ మతసామరస్యానికి పాటు పడుతూ లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీగా ఉన్న సిపిఐ పార్టీ నాలుగవ మహాసభలు ఆగస్టు 19, 20, 21, 22వ తేదీల్లో గాజుల రామారంలోని మహారాజా గార్డెన్ లో జరగనున్నాయని ఈ మహాసభల కొరకు కార్పొరేషన్ పరిధిలోని ప్రజలంతా విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సిపిఐ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.